పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళి మనుగడ...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్వచ్ఛతహిసేవ ఉత్సవాలలో భాగంగా కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం లో ఏక్ పేడ్ మా కె నామ్' (అమ్మ పేరు మీద వొక చెట్టు) కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీవి కట్టిమని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళి మనుగడ ముడిపడి ఉందని, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ప్రధానమంత్రి నరేంద్ర మోడి , రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు తదితరులు ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టి మన అందరిలో స్ఫూర్తి ని నింపారన్నారు. ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం లో పాల్గొని తమ తల్లి పేరుమీద కనీసం వొక్క మొక్కనైనా నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. దీనికి కంప్యూటరు విభాగాధిపతి డా. బొంతు కోటయ్య సమన్వయ కర్త గా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ డీన్లు, ఏవో డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ ఆద్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తమ తమ తల్లి పేరుపై మొక్కలను నాటారు.

ఎంఎల్ఎస్ పాయింట్ గేటు వద్ద ధర్నా

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హవాలా కార్మికుల నిరసన

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగారవరపుకోట మండలంలో ఎం.ఎల్.ఎఫ్ వద్ద ముఠా కార్మికులు ధర్నా కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ ముఠావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఠామేస్త్రులు మరియు కార్మికుల మాట్లాడుతూ కూలి రేట్ల అగ్రిమెంట్ ప్రకారం పెంపుదలను 01/01/24 నుండి కొత్త కూలీ జీతాలు పెంచి అమలు చేయాల్సిన సివిల్ సప్లై యూనియన్ యాజమాన్యం గత 9 నెలలు పూర్తయినప్పటికీ కూడా జీవోను అమలు పరచకుండా ఉండడంతో దీనిపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కూలీ రేట్లు పెంపుదల చేసి ఏరియర్స్ తో కలిపి జీవోను విడుదల చేయాలని రూట్ అప్లికేషన్ రద్దు చేయాలని ప్రతి నెల 10వ తారీకు కల్లా బిల్లులు చెల్లించాలి అని మరియు పని భద్రత కల్పించాలంటూ ఈనెల 25 నుండి 27వ తారీకు వరకు నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు అందులో భాగంగా లక్ష్మీవారం ఎంఎల్ఎస్ పాయింట్ గేటువద్ద ముఠామేస్త్రి ముఠా కార్మికులు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో డి.రామకృష్ణ, రమణ జి, కె.అప్పలనాయుడు, అప్పలనాయుడు, అచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రిటైర్డ్ అధికారి రూ.20 వేలు విరాళం

విశాలాంధ్ర-విజయనగరం: వరద బాధితులను ఆదుకొనేందుకు తమ వంతు సహాయం అందిస్తూ సమాజంలోని పలు వర్గాలవారు ముందుకు వస్తున్నారు. జలవనరుల శాఖలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరుగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన నగరంలోని పద్మావతి నగర్‌కు చెందిన ఎల్.ఆర్.సత్యనారాయణ వరద బాధితుల సహాయార్థం రూ.20 వేలు విరాళం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం చెక్కును జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు గురువారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. వరద బాధితుల సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన సత్యనారాయణను కలెక్టర్ అభినందించారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుని కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: జిల్లాలో నిర్వహించే ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలో ఉన్న కోరుకొండ సైనిక స్కూల్ కు విచ్చేసిన భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి, స్వాగతం పలికారు.

దీర్ఘకాలిక రోగాలపై అప్రమత్తంగా ఉండండి

డా. ఆర్ సామ్రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-జామి: దీర్ఘకాలిక రోగాలైన రక్తపోటు, మధుమేహ వ్యాధులపై నిరంతరం తనిఖీలు చేసుకుని, అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డా. ఆర్.సామ్రాజ్య లక్ష్మి కోరారు. గురువారం విజినిగిరి గ్రామంలో ఆరోగ్య శిబిరము ను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పోమాట్లాడుతూ, 30 సంవత్సరములు పైబడిన వారు క్రమం తప్పకుండా రక్తపోటు, మధుమేహ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆహారపు అలవాటులను మార్చు కోవడం తో పాటు, మంచి జీవనశైలి ద్వారా ఆరోగ్యం పొందవచ్చునని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందువలన, నీటిని వేడి చేసుకుని, వడపోసి త్రాగాలని తెలియజేశారు. ఆరోగ్య శిబిరమును ఎంపీడీవో నతీష్, సర్పంచ్ సూర్యా రావు, ఉప సర్పంచ్ సత్యనారాయణ సందర్శించి, పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టి.వి.టూరిజం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా 'ఇంటర్నేషనల్ ఎక్స లెన్స్ అవార్డును గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్(జియో), సిమ్ స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకుడు బి.రామకృష్ణకు ప్రదానం చేసారు. విశాఖ పట్నం దస్పల్లా వేదికగా సభా ప్రాంగణంలో అతిథులు జి.వి.యమ్.సి.అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి, వాస్తు రత్నభూషణ్ పట్నాయిక్ నారాయణ మూర్తి, విశ్రాంత మునిసిపల్ కమిషనర్ చదలవాడ హరిబాబు, వి11 న్యూస్ ఛానల్వ్యవస్థాపకురాలు కుమారి దీపికా గుణుకుల, ఎ.పి.మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) వ్యవస్థాపకుడు ఎ.యమ్.ప్రసాద్, ప్రముఖ దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపికను, ధృవపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. రెండు దశాబ్దాలకు పైగా రామకృష్ణ యోగా, పర్యావరణ రంగాలలో చేస్తున్న సేవలను కొనియాడారు. రామకృష్ణ కు అవార్డు రావడము పట్ల పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఆన్లైన్ యాప్స్ పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రేగిడి: ఆన్ లైన్ యాప్స్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ పద్మ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం లో భాగంగా గురువారం మండలం లోని బూరాడ గ్రామం ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం చేయడానికి భారత్ ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం స్వయంగా స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ టెక్నాలజీ, యాప్స ను జాగ్రత్తగా వాడాలని, అనవసరమైన యాప్స్, గాడ్జెట్స్, లింక్స్ వాడకూడదని తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బి దాలి నాయుడు,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.జ

రామతీర్థంలో నేడు ఆడియో సిడి ఆవిష్కరణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీరామ స్వామివారి దేవాలయంలో ఈ నెల 27 న 'శ్రీ రామతీర్థం రఘుపుంగవ సుప్రభాతం' ఆడియో సిడి ఆవిష్కరణ కార్యక్రమం జరగనుందని ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, వర్ధమాన గాయకుడు పవన్, నిత్య సంతోషిని గానం చేసి రూపకల్పన చేసిన సిడి ఆలయ ధర్మకర్త పి అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, విశాఖకు చెందిన వ్యాపారవేత్త కాళిదాసు చేతుల మీదుగా సిడి ఆవిష్కరించనున్నట్లు ఈఓ తెలిపారు. సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ కూడా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈఓ పిలుపునిచ్చారు.

శతశాతం ఇళ్ల నిర్మాణాలే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా శతశాతం ఇళ్ల నిర్మాణాలే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకై సచివాలయాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 2025 నాటికి ఆప్షన్ 1,2 విధానంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సదరు కాల పరిమితి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తయితేనే మార్చి 2025 నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ప్రారంభమవుతుందని అన్నారు. కావున ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత క్రమంలో శతశాతం ఇళ్ల నిర్మాణాలే ధ్యేయంగా లక్ష్యాలను నిర్దేశించిందని తెలిపారు. ఇందుకోసం ఈనెల 28వ తేదీన ఆనందగజపతి ఆడిటోరియంలో గృహ లబ్దిదారులతో మన ఇల్లు మన గౌరవం పేరిట అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కావున ప్రతి ఒక్కరు ఆయా సచివాలయాల పరిధిలో లబ్దిదారులలో తక్షణమే ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన మరియు చైతన్యాన్ని తీసుకురావాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎం.ఈ శ్రీనివాసరావు, టి పి ఆర్ ఓ సింహాచలం,మన ఇల్లు మన గౌరవం ప్రత్యేక అధికారులు, ఎమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఎమినిటీస్ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని కమిషనర్ పి.నల్లనయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శులకు మాట్లాడుతూ మెరుగైన పనితీరును కనపరచడంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. నగర రూపురేఖలు మారాలంటే అందుకు ఎమినినిటీస్ కార్యదర్శులదే ప్రాథమిక పాత్ర అని అన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో వార్డులలో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని అవి పరిష్కారం అయ్యే విధంగా పర్యవేక్షణ చూపాలన్నారు. కనీసం నెలకు ఒక్కసారైనా వాటర్ ట్యాంకులు పరిశుభ్రపరిచే విధంగా చూడాలన్నారు. తాగునీటి పంపిణీ లో ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. కుళాయిల ద్వారా బురద నీరు రాకుండా ఆలం విరివిగా వేయాలని చెప్పారు. అలాగే ఎప్పటికప్పుడు నీటి నమూనా పరీక్షలను చేపడుతూ పరిశుభ్రమైన నీరు పంపిణీ అయ్యే విధంగా చూడాలన్నారు. కాలువల్లో ఎప్పటికప్పుడు పూడికతీత లను తీసే విధంగా చూడాలన్నారు. అందరి సమిష్టి కృషితోనే నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

హృద్రోగంకు గురైన వారికి సిపిఆర్ తో పునర్జన్మను అందించవచ్చు : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తిరుమల-మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్.లో సుశిక్షులను చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ఫ్రంట్ లైను వారియర్ గా సమాజానికి ఇంకామెరుగైన సేవలందించేందుకు పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్. నిర్వహించుటలో సుశిక్షులను చేసేందుకు తిరుమల-మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఏదైనా రహదారి ప్రమాదం లేదా మరేదో సంఘటన జరిగినట్లుగా సమాచారం అందిన వెంటనే ఫ్రంట్ లైను వారియర్ గా సంఘటనా స్థలానికి ముందుగా చేరేది పోలీసులేనన్నారు. సంఘటనా స్థలంలో గాయాలతో అపస్మారక స్థితిలో పడివున్న వారికి అవసరాన్నిబట్టి గోల్డెన్ హవర్స్ లో సి.పి.ఆర్. చేస్తే, వారికి పునర్జన్మ అందించిన వారమవుతామన్నారు. అయితే, సి.పి.ఆర్. ఎప్పుడు, ఎలా, ఎంతసేపు నిర్వహించాలన్న విషయాలపై తప్పనిసరిగా పూర్తి అవగాహన ఉండాలన్నారు. వైద్యులు సూచించిన పద్ధతిలో సి.పి.ఆర్. నిర్వహిస్తే, సత్ఫలితాలిస్తుందన్నారు. అవసరమైన సందర్భాల్లో సి.పి.ఆర్. నిర్వహించే విధానం పట్ల పోలీసు సిబ్బందిని సుశిక్షులను చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. శిక్షణ పొందిన పోలీసులు తమ స్టేషనులో ఉన్న మిగిలిన పోలీసు సిబ్బందికి శిక్షణ అందిస్తే ఇంకా మెరుగగైన ఫలితాలు వస్తాయన్నారు.తిరుమల-మెడికవర్ ఆసుపత్రి ఎం.డి. డా? కే. తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ - దొమ్మీలు, ట్రొక్కిసలాటలు జరిగినపుడు మనల్ని మనం రక్షించుకొంటూ, ఇతరులను రక్షించేందుకు పోలీసు సిబ్బందికి తప్పనిసరిగా సి.పి.ఆర్. చేసే విధానం పట్ల అవగాహన ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ కృషితో సిబ్బంది అందరికి సి.పి.ఆర్. శిక్షణ ఇచ్చి, వారితో ప్రాక్టికల్గా సి.పి. ఆర్.చేయిస్తామన్నారు. తిరుమల-మెడికవర్ ఆసుపత్రి కార్డియాక్ వైద్యులు డా. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ - ఏ పరిస్థితుల్లో సి.పి.ఆర్. అందించాలన్న విషయం పట్ల అవగాహన అవసరమన్నారు. గుండె నుండి రక్త ప్రసరణ ఆగిపోయినపుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని, కార్డియక్ అరెస్టును గుర్తించి, సకాలంలో స్పందించి సి.పి.ఆర్. చేస్తే, తిరిగి గుండె పని చేస్తుందని, తద్వారా మనిషి ప్రాణాలనునిలప వచ్చునన్నారు. తిరుమల-మెడికవర్ వైద్యులు సి.పి.ఆర్. చేసే విధానం పట్ల పవర్ పాయింట్ ప్రజెంటేషను ప్రదర్శించి, అవగాహన కల్పించి, సి.పి.ఆర్. ఏ పరిస్థితుల్లో చేయాలి, ఎలా చేయాలి, ఎంతసేపు చెయ్యాలన్న విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించి, శిక్షణకు హాజరైన ప్రతీ ఒక్క పోలీసు సిబ్బందితో ప్రాక్టికల్ చేయించి, సి.పి.ఆర్. చేయడంపట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డా. జి.రామారావు, డా. షరీన్ హసన్ భట్, డా. రామలక్ష్మి, ఎస్బీ సిఐ ఎవి లీలారావు, ఆర్ఎస్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, ఆసుపత్రి టెక్నీషియన్స్ కే.వి. సాయి కుమార్, జి.దుర్గారావు, ఆర్.ఎస్.ఐ.లు, సివిల్ మరియు ఆర్మ్ డ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బాడంగి విద్యార్థులు

విశాలాంధ్ర-బాడంగి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక య్యారని హెచ్.ఎం. సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 24న పారాదిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో కెరమ్మ, ఎ.ప్రియాంక, సిహెచ్. నీలిమ, పి.రేవతి, ఎం ప్రసన్న,ఎస్. యస్వంత్ అండర్ 17 విభాగంలో కె.జ్యోతి, ఎం.శ్రీను జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు గొర్లె.బంగారునాయుడు తెలిపారు. వీరంతా అనంతపురం,తిరుపతి, నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నారు ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని హెచ్ఎం దత్తి సత్యన్నారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

సాలిపేటలో గ్రామ సందర్శన

విశాలాంధ్ర- గజపతి నగరం: మండలంలోని సాలిపేట గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు సచివాలయ సిబ్బంది సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలు గట్టిగ వచ్చిన పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనాలను రుచి చూచారు మరింత మెరుగైన వంటకాలతో పిల్లలకు భోజనాలు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక వైసిపి నాయకులు వైసిపి నాయకులు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ ఏవో సుదర్శనం సర్పంచ్ గంట్యాడ కళావతి, గ్రామ నాయకులు పైడపు నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

సబ్ జైలు ను సందర్శించిన జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం లో స్థానిక సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి బి కళ్యాణ చక్రవర్తి గురు వారం ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. వివిధ కేసుల్లో అరెస్టు కాబడి బెయిల్ రాకుండా ఎవరైనా జైల్లో ఉంటే జిల్లా మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని ఎవరైనా ఉచిత న్యాయ సేవలు కావాలనుకుంటే స్థానికంగా ఉన్న మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ అరుణ శ్రీ కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఖైదీలకు అందిస్తున్న పౌష్టికాహారం ను పరిశీలన చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కే విజయ్ కళ్యాణి, స్థానిక మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణ శ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణీ రావు, ఉచిత న్యాయ సేవలు ప్యానల్ న్యాయవాది సిహెచ్ యల్ వి ప్రసన్న కుమార్, ఎస్ సాయి హేమంత్ పాల్గొన్నారు.

విక్రమ్ దంపతులు జనసేనలో చేరిక

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం డిసిఎంఎస్ మాజీ చైర్ పర్సన్ అవనాపు భావన, యోగా సంఘం అధ్యక్షుడు అవనాపు విక్రమ్ దంపతులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో గురువారం జనసేనలో చేరారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో విక్రమ్ దంపతులకు పవన్ కళ్యాణ్ స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అదుపుతప్పి బోల్తా పడ్డ లారీ

తప్పిన ప్రాణనష్టం

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం మండలంలో ఏ. రావివలస నుంచి చేపలకంచెరు వెళ్లే రహదారిలో రావి వలస సమీపంలో గురువారం ప్రమాదవశాస్తు ఒక లారీ బోల్తా పడింది. గుజరాత్ నుంచి భారీ పైపుల లోడుతో నిర్మాణంలో ఉన్న విమానాశ్రయం లోపలికి వస్తున్న లారీ మరో వాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కనున్న బెర్మ పైకి దిగింది. తిరిగి బెర్మ పైనుండి రోడ్డు ఎక్కేందుకు చాలాసేపు ప్రయత్నించినప్పటికీ కుదరక బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. అయితే ఈ రోడ్డుకి ఇరువైపులా ఎల్. అండ్. టి సంస్థకు సిమెంటు, ఇనుము వంటి లోడ్లతో భారీ వాహనాలు రాకపోకలు చేస్తుండడంతో రోడ్డు ప్రక్కల ఇరువైపులా బెర్మలు పాడయి గోతులు ఏర్పడ్డాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సివిల్ సప్లయర్స్ హమాలీలకు పాత బకాయిలతో సహా చెల్లింపులకు ప్రత్యేక జీవో జారీ చేయాలి

ఏపీ సివిల్ సప్లైస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర -బొబ్బిలి: సిపిఐ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ సివిల్ సప్లయర్స్ హమాలీ సంఘం జట్టు మేస్త్రీలు పొందూరు గోపి, మెండి నరసింహులు, నారాయణరావు తదితరుల ఆధ్వర్యంలో గురువారం పట్టణం గ్రోత్ సెంటర్ దరిలో ఏపీ సివిల్ సప్లైస్ ఎమ్మెల్ ఎస్ పాయింట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు .తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సివిల్ సప్లయర్స్ హమాలీ లకు పాత కూలి రేట్లు బకాయిలు ఈ సంవత్సరం జనవరి నెల నుండి కొత్త కూలి రేట్లు ప్రభుత్వం సంబంధిత సివిల్ సప్లయర్స్ అధికారుల ద్వారా బకాయిల చెల్లింపులకు కూలి రేట్లు పెంచడానికి సంబంధిత ఏపీ సివిల్ సప్లయర్స్ హమాలీ సంఘం నాయకులు తో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేయవలసి ఉంది. కానీ ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు సమస్యలు పరిష్కారానికి నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పాత బకాయిలు చెల్లింపులకు కొత్త కూలి రేట్ల పెంపుకు ఏపీ సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక జీవో జారీచేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 9 నెలలు కాలం గడుస్తున్న హమాలీలు సమస్యను పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీ సివిల్ సప్లై హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి హమాలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో ముల్లు రామారావు, పోలినాయుడు, రాయి లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకై న్యాయవాదులు రూ.15 లక్షల సాయం

విశాలాంధ్ర-వంగర : ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్ధం వంగర మండలం రుషింగి గ్రామానికి చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది ఎలకల రాజ గోపాల్ సుప్రీంకోర్టు తెలుగు న్యాయవాదులురూ. 15 లక్షలను అందజేశారు. న్యాయవాదులు యలకల రాజగోపాలరావు, అల్లంకి రమేష్, చంద్రమోహన్, పట్టాభిరామ్ తదితరులు ఏపి ముఖ్యమంత్రి సహాయనిధికి ఈ రూ.15 లక్షల రూపాయలవిరాళాన్ని ఢిల్లీలోని ఎ.పి. భవన్ రెసిడెంట్ కమిషనరుకు అందజేశారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ గణేష్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ సూచించారు. మండలంలోని సతివాడ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నియమాల గురించి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయన్నారు. పోక్సో చట్టం పట్ల విద్యార్థులంతా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి అంశాన్ని విద్యార్థులకు క్షుణ్ణంగా ఎస్సై వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాటిపూడి జలాశయానికి బుచ్చి అప్పారావు పేరు కొనసాగించాలి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం



విశాలాంధ్ర-వేపాడ : తాటిపూడి జలాశయానికి స్వతంత్ర సమరయోధుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును కొనసాగించాలని కోరుతూ మండల సర్వసభ్య సమావేశం లో సభ్యులు బుధవారం తీర్మానం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ఎస్.కె.ఆర్. పురం ఎంపీటీసీ సభ్యుడు వేచలపు వెంకట చినరామునాయుడు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిపూడి జలాశయానికి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును పెడుతూ జీఓ జారీ చేసిందని గుర్తు చేశారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఆయన పేరును తొలగిస్తూ జీఓ జారీ చేసిందన్నారు.తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణం కోసం ఆయన కృషి చేయడంతో పాటు పది ఎకరాల భూమిని ఇచ్చారని,అలాగే ఈ ప్రాంత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు.అటువంటి వ్యక్తి పేరును రిజర్వాయర్కు తొలగించడం సరికాదన్నారు. కూటమీ ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించు కొవాలని సూచించారు.తాటిపూడి జలాశయానికి గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును పునరుద్ధరించాలని చేసిన తీర్మానం జిల్లా పరిషత్ కు పంపిస్తామన్నారు.

ముడిదాం రాయవలసలో టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన. ఇది "మంచి పాలన" కార్యక్రమాన్ని ముడిదాం రాయవలస గ్రామాల్లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రభుత్వ ఉద్యోగస్తులు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసినాయుడు కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అవ్వ తాతలకు పెన్షన్ పెంచి భరోసా ఇచ్చారు. నిరుపేదలకు ప్రతి పూట కడుపు నిండేలా ఆహారం అందించేందుకు అన్నా క్యాంటీలను ఏర్పాటు చేయడం జరిగిందని. అలాగే సహకాలములో జీతాలు అందుతుండడంతో ఉద్యోగుల ఆనందముతో ఉన్నారని అన్నారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి అధికారిగా ప్రశాంత్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా గరుడపల్లి ప్రశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా కలసి తన నియామకం గురించి తెలిపారు. గతంలో ఈయన అల్లూరి సీతారామారాజు జిల్లాలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ నైపుణ్యాభివృద్ధి అధికారిగా చేసిన ఎన్.గోవిందరావు అనకాపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

స్వచ్ఛతా హి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం యుద్ధ స్థంబం పార్కు వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) సందర్శించారు. అనంతరం, యుద్ధ స్థంభం పార్కు సుందరీకరణ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా బొబ్బిలిలో చారిత్రక ప్రదేశమైన యుద్ధ స్థంభం వద్ద మున్సిపల్ కమీషనర్ లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు పలు కార్యక్రమాలు (పెయింటింగ్, స్టిల్ట్ రిమూవల్, పార్కు క్లీనింగ్) నిర్వహించారు. విజయవాడ వరదల సమయంలో బొబ్బిలి మున్సిపల్ కార్యాలయం తరుపున వెళ్లి అక్కడ సహాయ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే బేబీ నాయన అభినందిస్తూ బట్టలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబర్కి శరత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సందర్శనలో సమస్యలు ఏకరువు

విశాలాంధ్ర-దెంకాడ: మండలంలోని గొలగాం గ్రామంలో జరిగిన గ్రామ సందర్శనలో గ్రామస్తులు సమస్యలపై ఏ కరువు పెట్టారు. గురువారం గోలగాం సచివాలయంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి జమదగ్ని హాజరై గ్రామస్తులను సమస్యలు తెలపాలని కోరగా. గ్రామ సర్పంచ్ బూర్ల అప్పలనాయుడు తో సహా గ్రామస్తులంతా మంచినీటి సమస్యతో గ్రామస్తులమంతా ఇబ్బంది పడుతున్నామని ఈ సమస్యగత కొంతకాలంగా ఉన్నప్పటికీ అధికారులు దీనిపై దృష్టి సారించకపోవడం విడ్డూరంగా ఉందని ఏకరువు పెట్టారు. గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లు లేక దోమల బారిన పడుతున్నామని దీనివలన అనారోగ్యాలకి గురికావాల్సి వస్తుందని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను గ్రామ సందర్శనలో తెలుపుతూ పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. అలాగే అధికారుల బృందం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను అంగనవాడి కేంద్రం ను పరిశీలించారు. సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, అన్ని శాఖల అధికారులు, గ్రామ ఉపసర్పంచ్ అచ్చం నాయుడు, టిడిపి నాయకుడు గంగాధర్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం లో కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో గల పాచలవలస గ్రామంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు టీడీపీ నాయకులు గుషిడి వేణు ఆధ్వర్యంలో టిడిపి నాయకులుతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి, గోడలకు స్టిక్కర్లను అంటించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని 100 రోజుల్లో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, సుంకరి సత్యం, దుప్పాడ చిన్నంనాయుడు, పెంట తిరుపతి,బెజవాడ బంగారు నాయుడు, సత్యారావు, తహసీల్దార్,ఈ ఓ పి ఆర్ డి , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మండల స్థాయి ఆటల పోటీలు

పాల్గొన్న విద్యాశాఖ అధికారిని లక్ష్మి



విశాలాంధ్ర- శృంగవరపు కోట : శృంగవరపు కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గురువారం ఉదయం మండల స్థాయి స్కూల్ గేమ్స్ బాలుర ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారిని పాదం గణపతి లక్ష్మి, కేంబ్రిడ్జ్ నారాయణ ఏజీఎం జి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బి.శివప్రసాద్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి లక్ష్మణరావు, మండల క్రీడా కోఆర్డినేటర్ ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు క్రీడలను లాంచన ప్రాయంగా ప్రారంభించి, అతిథులకు క్రీడా కారులను పరిచయం చేశారు. అనంతరం క్రీడాకా రులను ఉద్దేశించి ముఖ్య అతిధి ఎంఈఓ పాదం గణపతి లక్ష్మి మాట్లాడుతూ క్రీడా సర్టిఫికెట్ల వలన ఉన్నత చదువులకు 2% ఉద్యోగాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు. అనంతరం మండల క్రీడా కోఆర్డినేటర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ బాలుర స్కూల్ గేమ్స్పోటీలో 280 మంది క్రీడాకారులు పాల్గొన్నారుఅని కబడ్డీ ,వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, అథ్లెటిక్స్ ,యోగ చెస్ క్రీడలను నిర్వహించి ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులను ఎంపిక చేసామని త్వరలో జరగబోవు నియోజకవర్గస్థాయి పోటీలలో వీరు ఎస్ కోట మండలానికి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు . ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాజమాన్యం క్రీడాకారులకు మిడ్ డే మీల్స్ ద్వారా భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణి, స్వాతి, వెంకటలక్ష్మి, విజయశాంతి, గోపి, గణేష్, ఇతర ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందించారని శ్రీరాములు తెలిపారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు ఉండాలి

సిఐ వివిఎన్ మూర్తి



విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలమేరకు ఎస్.కోట పట్టణ కేంద్రంలో ఉన్న చైతన్య డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు వాడుక నివారణపై సెమినార్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వాడకంపై జరిగే అనర్థాలు మరియు వాడితే వచ్చే తీవ్ర ప్రభావాలు గురించి కుటుంబ సభ్యులు మరియు ఆర్థిక సమస్యల గురించి మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి సి ఐ వి ఎన్ మూర్తి విద్యార్థులకు అవగాహనను కల్పించారు మరియు ఎన్ డి పి ఎస్ చట్టాల గురించి వీడియోలు మరియు కరపత్రాలు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి స్టూడెంట్స్, టీచర్స్, మరియు పోలీస్ డ్రగ్ కంప్లైంట్ బాక్స్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు, కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కొండవెలగాడ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలంలోని కొండవెలగాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలువురు నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 24, 25 తేదీల్లో నెల్లిమర్ల ఫుట్బాల్ గ్రౌండ్లో నిర్వహించిన మండలస్థాయి ఎంపిక పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి జానశంకర్, పీడీ పతివాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.

డిప్యూటీ తహసీల్దార్ శైలజకు బదిలీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ తహసీల్దార్ డి శైలజకు విజయనగరం భూసేకరణ విభాగానికి(యూనిట్-3) బదిలీ అయ్యింది. ఆమెస్థానంలో గజపతినగరం సీఎస్ డీటీ రవిశంకర్ బదిలీపై నెల్లిమర్ల విచ్చేస్తున్నారు. ఇక్కడ సీఎస్ డీటీగా పనిచేస్తున్న వి జగన్నాధరావుకు ఎన్నికల డీటీగా నెల్లిమర్లకే బదిలీ అయ్యింది. ఇక్కడి ఎన్నికల డీటీగా పనిచేస్తున్న మూర్తి గంట్యాడ సీఎస్ డీటీగా బదిలీపై వెళ్తున్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారకండి.

ఎస్ఐ దుర్గాప్రసాద్



విశాలాంధ్ర-పూసపాటి రేగ: నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారింది.మాదక ద్రవ్యాల నియంత్రణ పై గురువారం సూర్యోదయ జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమం స్థానిక ఎస్ఐ దుర్గాప్రసాద్ నిర్వహించారు.అతను మాట్లాడుతూ మారక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ "సంకల్పం" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాల్లో నిర్వహించి, మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది. వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా తెలియజేసారు . భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ మాట్లాడ్తు యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలంతోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసుకోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు పడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించలేకున్నారన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా చట్టాలను రూపొందించి, శిక్షలను కఠినతరం చేసారన్నారు. హత్య చేసిన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించి,14 సం. ల జైలు జీవితం తరువాత జైలు నుండి విడుదల చేస్తుంటే, గంజాయి, ఇతర మత్తు పదార్ధాలతో పట్టుబడిన నిందితులకు గరిష్టంగా 20సం.లు వరకు శిక్ష విధిస్తున్నారంటే ఈ తరహా నేరాలు, చట్టాల తీవ్రతను ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకులు డ్రగ్స్ కు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని,వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని,తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడితే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాధమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటినుండి బయట పడవచ్చునని అన్నారు. భవిష్యత్తులో డ్రగ్స్ వినియోగదారులు, అమ్మేవారి, సరఫరా చేసేవారి సమాచారం సేకరించేందుకు డ్రాప్ బాక్సును కూడా ఏర్పాటు చేస్తామని భోగాపురం రూరల్ సీఐ జి .రామకృష్ణ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో పూసపటిరేగ ఎస్ఐ. దుర్గాప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి వైసీపీ ఆపన్నహస్తం

రూ.1లక్ష చెక్కును అందజేత



విశాలాంధ్ర-వేపాడ : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా ముందుంటారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులు అన్నారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎన్ఎస్సి ఎల్ ఫార్మా కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన సోంపురం గ్రామానికి చెందిన జాగరపు ప్రకాష్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ.1లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఆపద వచ్చినవారికి అండగా ఉండాలన్నదే జగన్మోహన్ రెడ్డి సిద్ధాంతమన్నారు. అలాగే అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.1లక్ష రూపాయలు చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అధికార కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామంటూ అమలచేయకుండా 100 రోజుల తర్వాత ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టడంపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ శానాపతి అప్పారావు,పార్టీ సీనియర్ నాయకులు వేచలపు వెంకట చినరామునాయుడు, నెక్కల నాయుడు బాబు, మూకల కస్తూరి, ఎస్.కోట జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.జగ్గిబాబు,సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైస్. ఎంపీపీ అడపా ఈశ్వరరావు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్దెకు ఘన సన్మానం

చీపురుపల్లికి ప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్ర పార్టీ అధిష్టానం



విశాలాంధ్ర-చీపురుపల్లి : మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీ విప్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గద్దె బాబురావు నకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పదవి భరించడం పట్ల చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు... ఈ మేరకు గురువారం ఉదయం గద్దె నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కారణం మురళీమోహన్రావు. జనపాల ప్రసాద బాబు. డి రవి ఆధ్వర్యంలో చీపురుపల్లి జి శిఖదాం గరివిడి మండలాల నుంచి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గద్దె బాబురావుని ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ పదవి దక్కడం పట్ల టిడిపి నాయకులు గద్దెకు బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.. 1982 నుండి పార్టీ ఆవిర్భావంతో తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం పార్టీలో పదవులు అలంకరించి ఈ ప్రాంత అభివృద్ధికి, ఈ ప్రాంత ప్రజలకు సమస్యల పరిష్కారమునకు కృషి చేసిన గద్దె బాబురావును డైరెక్టర్ పదవ భరించడం పట్ల ఈ ప్రాంత ప్రజలకు మరింత మేలు జరుగుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.. చీపురుపల్లి కి చెందిన సీనియర్ నాయకుడు గద్దె బాబురావు నకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం డైరెక్టర్ పదవిని ఇచ్చి సముచిత స్థానం కల్పించిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండలం రూరల్ నాయకులు వర్గం ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు ఆధ్వర్యంలో పలు గ్రామాల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు గద్దెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కారణం మురళీమోహన్రావు. రౌతు నారాయణరావు. దన్నాన రామచంద్రుడు ఆరతి సాహూ. నబి సోనియా మహంతి అప్పలనాయుడు, జలపాల ప్రసాద్ బాబు డి రవి ఇజ్జిరోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేయడం అభినందనీయం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వందరోజుల పాలనాకాలంలో ఇది మంచి ప్రభుత్వంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేశారని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. ఈరోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సమావేశం స్థానిక 37 వ డివిజన్ బీసీ కాలనీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో నిర్వహించారు. ముందుగా ఆ ప్రాంతంలో మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 సాకారంలో అమూల్యమైన సలహాలను, సూచనలు ఇవ్వడంతో పాటు ప్రజలు భాగస్వామ్యులు కావాలని అన్నారు.వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను వివరించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల తన పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేస్తున్న వైనం అభినందనీయమని అన్నారు. సంక్షోభం నుండి సంక్షేమం దిశగా ఆయన అందిస్తున్న సుపరిపాలన ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో రూపొందించిందే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అని అన్నారు. మెగా డీఎస్సీ ని విడుదల చేయడంతో పాటు ప్రతి నెల ఒకటో తేదీన 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లో భాగంగా ప్రజా సూచనలను సలహాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రత్యేక అధికారి రోజా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుండె పరిరక్షణకై అవగాహన ర్యాలీ, సదస్సు

ఆసుపత్రి ఎం.డి డాక్టర్ కొడాలి తిరుమల ప్రసాద్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తిరుమల మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 29న పట్టణంలో గుండె పరిరక్షణ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహిస్తున్నామని ఆసుపత్రి ఎం.డి డాక్టర్ కొడాలి తిరుమల ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ, సదస్సు ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న ఈ ర్యాలీని కోట వద్ద జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగర్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ప్రారంభిస్తారని తెలిపారు. కోట వద్ద ప్రారంభమైన ర్యాలీ మూడు లాంతర్లు, గంట స్తంభం, బాలాజీ జంక్షన్ మీదుగా తిరుమల మెడికవర్ ఆసుపత్రి కి చెరుకుంటుందని వివరించారు. అనంతరం ఆసుపత్రి సెమినార్ హాల్లో గుండె సమస్యలపై ప్రత్యేక వైద్యులతో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వయో శ్రేష్ఠులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. అదేరోజు ఆసుపత్రిలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలను మొదటగా పేరు నమోదు చేసుకున్న 100 మందికి ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ ఏ శరత్ కుమార్ పాత్ర, డాక్టర్ బి రవికుమార్, డాక్టర్ జి.వాసుబాబు, డాక్టర్ ఆర్.వి.దుర్గాప్రసాద్, ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎస్.మల్లిఖార్జునరావు, డాక్టర్ భట్ తదితరులు పాల్గొన్నారు.

జెఎన్టియు జీవి విద్యార్థులు రక్తదాన శిబిరం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక జెఎన్టియు జివి కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1&2ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 82 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. జేఎన్టీయు జీవి ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు ముందుగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రాజ్యలక్ష్మి ,యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి జయసుమ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు రక్తదానం చేయడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. యూనివర్సిటీ నుండి విద్యార్థులు రక్తదానం చేయడానికి ఇంతమంది విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఏ. శ్రీనివాసులు మరియు %చీూ% యూనిట్ - 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. బి. ధర్మారావు పాల్గొని విద్యార్థులు అందరికీ రక్తదానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుంచి డాక్టర్. సునీల్, డాక్టర్. శిరీష, డాక్టర్. సిహెచ్. నందిని, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్.అప్పలనాయుడు, వైద్య సిబ్బంది టెక్నీషియన్లు పాల్గొని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

గ్రామ సమస్యలు పరిష్కారానికే గ్రామ సందర్శన

విశాలాంధ్ర-లక్కవరపుకోట: గ్రామ సమస్యలు పరిష్కారానికి గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ కే రూపేష్ అన్నారు. మండలంలోని గురువారం కళ్లెంపూడి గ్రామ సందర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, పంచాయితీ భవనం తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి భవనము శిథిలావస్థకు చేరుకోవడంతో నిర్వహణ కష్టంగా ఉందని గ్రామస్తులు తెలిపారు అన్నారు. ప్రస్తుతానికి ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణ చేయవలసిందిగా తెలియ జేయడం జరిగిందన్నారు. గ్రామంలో గుడిసె వారి వీధి లో మురుగునీరు కాలువ ప్రవాహము గ్రామంలో కొంతమంది గిరాకీ భూమి ఆటంకం గ ఉండుటవలన గ్రామానికి వ్యర్థ నీరు వలన ఇబ్బంది ఎదురవుతుందని గ్రామస్తులు తెలిపారు అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎం. పి. డి. ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి జి జ్ఞానేశ్వరరావు సర్పంచ్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి కుమ్మపల్లి గ్రామాలలో గురువారం తెలుగుదేశం నాయకులు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, దేక్క దేముడు నాయుడు ఈశ్వరరావు, సారధ్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు. గత ప్రభుత్వం అరాచకాలతో కష్టాలు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేవలం 100 రోజుల్లో సుపరిపాలన అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్రం అథోగతిలో ఉందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే సంక్షోభంలోనూ సంక్షేమం అందించారని గుర్తు చేశారు. ప్రజాసంక్షేమం పట్ల తన చిత్తశుద్ధి చాటారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి చరిత్ర సృష్టించారన్నారు. పేదోడికి రూ.5కే నాణ్యమైన భోజనం కోసం అన్న క్యాంటీన్లు ప్రారంభించామన్నారు.100 రోజుల్లో తమ కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం పేరుతో ప్రజల్లోకి వెళు _న్నామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, నాయకులు నాగిరెడ్డి ముత్యాల నాయుడు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన రవీంద్ర భారతి విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు మండల స్థాయి అండర్ 14 అండర్ 17 విభాగాలలో సత్తా చాటారు ఈ పోటీలలో కబడ్డీ సీనియర్ విభాగంలో మౌలీశ్వర్ సాయి , జూనియర్ విభాగంలో యశ్వంత్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు,అదేవిధంగా కోకో సీనియర్స్ విభాగంలో హర్షవర్ధన్ జూనియర్స్ విభాగంలో కార్తీక్ . రన్నింగ్ సీనియర్స్ విభాగంలో మౌలీశ్వర్ 400 మీటర్లలో గెలుపొందారు .బ్యాడ్మింటన్ విభాగంలో యశ్వంత్ . వాలీబాల్ విభాగంలో చరణ్ విజయం సాధించారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి మరియు రవీంద్ర భారతి పాఠశాలల డివిజనల్ ఇన్చార్జ్ శివ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృప ను యాజమాన్యం అభినందించడం జరిగింది.

తారాపురంలో ఇది మంచి ప్రభుత్వం



విశాలాంధ్ర-రామభద్రపురం : మండలంలోని తారాపురం గ్రామంలో గురువారము ఎంపీటీసీ సభ్యురాలు బెవ ర సునీత, టిడిపి నాయకులు బెవర సీతా రాము, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వము ఇచ్చిన హామీలులో భాగంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3000 ఉన్న వృద్ధాప్య పింఛను 4000 రూపాయలు, వికలాంగుల పింఛను 6000 అందించి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అలాగే ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లోభాగంగా 16 వేల పోస్టులు కు నిరుద్యోగులకు వరం లాంటిది అన్నారు. అలాగే1453 కోట్ల రూపాయలు పంచాయితీల బలోపేతం కొరకు సర్పంచులు ఖాతాలలో జంప్ చేసింది ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి సీతా రాము, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ..

కోడిపందెం స్థావరంపై దాడి : నలుగురు అరెస్ట్

వల్లంపూడి ఎస్ఐ దేవి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరంపై గురువారం దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని వల్లంపూడి ఎస్సై బి.దేవి తెలిపారు. ఈ మేరకు వారి వద్ద నుండి రూ. 400లు నాలుగు కోడిపుంజులను సీజ్ చేయడం జరిగిందన్నారు.వీరిపై పెట్టి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఈ దాడిలో కానిస్టేబుల్ కనకరాజు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన విరమించుకోవాలి

సిబిఎం పాఠశాల బొబ్బిలి నుండి తరలింపు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం చీపురుపల్లి వీధి సిపిఎం పార్టీ శాఖ మహాసభలో తీర్మానం గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకువస్తే మేము అంగీకరించం చెప్పినా చంద్రబాబునాయుడు ప్రభుత్వం మరలా స్మార్ట్ మీటర్లు బిగించని విధానాన్ని తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని శాఖా కార్యదర్శి డి. ఆదిలక్ష్మి అన్నారు. నిత్యవసర వస్తువు ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి ప్రజలు పరిస్థితి దయనీయంగా ఉందని ఈ సమయంలో స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలగచేయొద్దని అన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానే అంబానీ మల్టీ నేషనల్ కంపెనీల యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బొబ్బిలిలో సిబిఎం స్కూల్ ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఇక్కడ నుండి కోమటి పల్లి తరలించే ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణం కార్యదర్శి పి. శంకర్రావు, పార్టీ సభ్యులు లంక లక్ష్మి, దాలి రామలక్ష్మి, వై. లలిత పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అధికారులు వార్డు పర్యటన



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ న్యూస్ : ప్రతి గురువారం వార్డు పర్యటనలో భాగంగా ఈరోజు 10వ డివిజన్లో నగరపాలక సంస్థ అధికారులు పర్యటించారు. సుంకర వీధి మర్రిచెట్టు వద్ద నుండి ప్రారంభమైన వార్డు పర్యటనలో పారిశుధ్యం, అంగన్వాడీ కేంద్రాలు, పార్కుల స్థితిగతులను పరిశీలించారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటికై అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెప్పారు. సమస్యలను ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచి పరిష్కారానికి కృషి చేయగలమని సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఏవో సీతారామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దివ్యాంగులు, కుష్టు వ్యాధి గ్రస్తులు సామాజికంగా, ఆర్థికంగా అన్నిరంగాల్లో రాణించాలని విభిన్నప్రతిభా వంతులు సంక్షేమ శాఖ జిల్లా ఎ.డి జీవీబీ జగదీష్ అన్నారు. గురువారం లెప్రసీ మిషన్ 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హీల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, లెప్రసీ వ్యాధిగ్రస్తులతో చాంపియన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడి జగదీష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే లెప్రసీ వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులకు ప్రభుత్వం పింఛన్ సదుపాయాన్ని కల్పిస్తోందన్నారు. హీల్ ప్రాజెక్ట్ మేనేజర్, కో ఆర్డినేటర్లు కిస్మత్ నందా, తాలాడ దీప్తి లు మాట్లాడుతూ కుష్టు తోడ్పాటు అందించాలన్న ఉద్దేశంతో లెప్రసీ మిషన్ స్థాపించడం జరిగిందని నేటికి ఈ సంస్థ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు లెప్రసీ మిషన్ సంస్థ తోడ్పాటు అందిస్తోందన్నారు. వీరు సామాజిక ఆర్థికంగా ఎదిగేందుకు, జీవనోపాధి కల్పించేందుకు చేతి వృత్తులపై ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా డి ఎం ఎన్ ఓ అధికారిణి అర్చన, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సత్తి అచ్చి రెడ్డి, హెల్పింగ్ హేండ్స్ హిజ్రాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండబాబు, సీడీపీఓ వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు మెరుగు కు కృషి చేయాలి

వంగర స్పెషల్ ఆఫీసర్ సందీప్కుమార్

విశాలాంధ్ర-వంగర: ఉపాధ్యాయులు ''విద్యాప్రమాణాల మెరుగుకు కృషి చేయాలని జిల్లా బిసీ సెల్ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ నందీప్ కుమార్ ఉపాధ్యాయులకు అదేశాలు జారీచేశారు.గురువారం నాడు గ్రామ సందర్శనకార్యక్రమంలో భాగంగా అర సాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. ఆయన పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. నేరుగా ఆయన విద్యార్థులకు ప్రశ్నలువేసి సమాదానాలను రాబెట్టారు. అనంతరంఆయన పాఠశాల హెచ్ఎం తో సహా పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరచడానికి కృషి చేయాలని సూచించారు.ప్రతీ విద్యార్థి ఉన్న త విద్యనభ్యశించే విధంగా తయారైన ట్లుచర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకంలో మెనూ తప్పని సరిగాఅమలు చేసి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండే టట్లు చూడాలని ఆహెచ్ ఎం జగదేశ్వరికి ఆయన తగుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంఈఓ టు వై.దుర్గారావు, జడ్పీ ఉన్నత పాఠశా హెచ్ ఎం జగదేశ్వరి ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.